నవరత్నాలతో ప్రతి ఇంటికీ సంక్షేమం

- గత 30 ఏళ్లలో జరగని అభివృద్ధిని ఈ నాలుగున్నరేళ్లలో చూపాం
- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి


గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా రేణిగుంట జ్యోతినగర్‌లో మహిళ సమస్య తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

రేణిగుంట: శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని 30 ఏళ్ల పాలించిన బొజ్జల కుటుంబం చేయలేని అభివృద్ధిని ఈ నాలుగున్నరేళ్లలో చేసి చూపామని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి స్పష్టం చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి రేణిగుంట పట్టణం జ్యోతినగర్, అన్నైనగర్, గణేష్ నగర్‌లో పర్యటించి ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నవరత్న పథకాల లబ్ధిపై ఆరా తీశారు. ప్రతి ఇంటా ఆయనను సాదరంగా ఆహ్వానించి జగనన్న పాలనలో పథకాలు నేరుగా ఇంటికే చేరుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. డ్రైనేజీ కాలువలు నిర్మించాలని, ఇంకా కొందరికి ఇంటిస్థలాలు అందలేదని, పట్టాలు ఇచ్చినా ఇళ్లస్థలాలు చూపలేదని కొందరు మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఎమ్మెల్యే వారికి బదులిస్తూ 30ఏళ్లుగా ఈ ప్రాంతం అభివృద్ధిని పట్టించుకోలేదని, తాను ఎమ్మెల్యే అయ్యాక సీసీ రోడ్లు వేసిన విషయాన్ని గుర్తు చేస్తూ త్వరలోనే డ్రైనేజీ కాలువల నిర్మాణం కూడా చేపడతామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో రేణిగుంటలోని పేదలకు సెంటు స్థలం ఇవ్వలేదని, తాము వచ్చాక రేణిగుంట మండలానికి 10వేల ఇంటిపట్టాలు అందించామన్నారు. వారిలో కొందరికి పట్టాలు ఇచ్చినా, చంద్రబాబు నాయుడు కోర్టుల్లో కేసులు వేయించి పేదల ఇళ్లను అడ్డుకున్నారని, ఆ సమస్యను కూడా త్వరలోనే పరిష్కరించి అందరికీ ఇంటిస్థలాలు చూపుతామన్నారు.


ఎమ్మెల్యేకు కర్పూర హారతులు పడుతున్న మహిళలు

ప్రతి ఇంటికీ లబ్ధి చేకూర్చాం..

అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటా సరాసరి నవరత్నాలు పథకాల కింద రూ.5 లక్షలు నుంచి రూ.7లక్షల వరకు నేరుగా ప్రజలకు లబ్ధి చేకూరిందని అక్కచెల్లెమ్మలు సంతోషం పంచుకోవడం చూస్తుంటే ఆనందంగా ఉందన్నారు. గత పాలనలో అర్హత ఉన్నా పథకాలు అందాలంటే పచ్చనేతల ఇళ్ల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఉండేదని, అయితే ప్రస్తుతం వలంటీర్‌ను నేరుగా ఇంటికి పంపి సంక్షేమ పథకాల లబ్ధిని అందిస్తున్నట్లు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుని సంక్షేమ పాలనకు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సంధ్యారాణి, మండల పార్టీ అధ్యక్షుడు గంగారి రమేష్, మండల నాయకులు జువ్వల దయాకర్‌రెడ్డి, సర్పంచ్ నగేషం, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, ఎంపీటీసీలు జువ్వల ధనంజయరెడ్డి, సుందరమూర్తి, జాన్‌బాబు, రసూల్, ఖదీర్, రఫీవుల్లా, మన్యం శ్రీనివాసులురెడ్డి, జ్యోతినారాయణ, ఎంజీ రాజేష్, వార్డు సభ్యుడు ఇన్బనాదన్, ఇరానీ ఖాదర్, అరుణ్, మిథున్ శాలీ, రాజేంద్ర, షబ్బీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇంటి పట్టాలు అందజేత


ఇంటిపట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి బుధవారం పేదలకు ఇంటి పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేణిగుంట మండలం ఎలమండ్యం పంచాయతీ అడుసుపాళెం గ్రామంలో 65 మంది పేదలకు ఇంటి పట్టాలు లేవని తన దృష్టికి వచ్చిందన్నారు. అధికారులతో మాట్లాడి వారికి పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన సాగిస్తున్నారన్నారు. ఆయనకు మనమంతా అండగా నిలవాలని కోరారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గంగయ్య, రోశిరెడ్డి, మురగయ్య, హేమంత్, గురవారెడ్డి, తహసీల్దారు, వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.

టోల్‌గేట్ ఏర్పాటుపై అభ్యంతరం


అటవీ సిబ్బందితో చర్చిస్తున్న ఆలయ ఈఓ, చైర్మన్

నారాయణవనం: కైలాసనాథకోనలో అటవీ శాఖ టోల్‌గేట్ ఏర్పాటు చేస్తుండడంపై దేవదాయశాఖ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కైలాసనాథకోన ఆలయ ఈఓ కృష్ణనాయక్, చైర్మన్ సుబ్రమణ్యంయాదవ్ మాట్లాడుతూ.. కామాక్షాంబిక సమేత కైలాసనాథస్వామి ఆలయంలో దేవదాయశాఖ ఆధ్వర్యంలో నిత్య కైంకర్యాలు జరుగుతున్నాయని తెలిపారు. సుమారు 40 ఏళ్లుగా పర్యాటకులు, భక్తుల వాహనాల నుంచి కనీస టోల్‌ను దేవదాయశాఖ వసూలు చేస్తోందన్నారు. ఎలాంటి అనుమతులు, ఉత్తర్వులు లేకుండా బుధవారం అటవీశాఖ సిబ్బంది కైలాసనాథకోనలో టోల్‌గేట్ ఏర్పాటు పనులు చేపట్టిందని చెప్పారు. అభ్యంతరం తెలిపినా పట్టించుకోకపోవడంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. నిత్య కైంకర్యాలు, ఉత్సవాలు, వసతులను దేవదాయశాఖ ఏర్పాటు చేస్తుంటే, అటవీశాఖ ఎలా టోల్ వసూలు చేస్తారని ప్రశ్నించారు. అటవీశాఖ టోల్‌గేట్ ఏర్పాటు నిర్ణయాన్ని విరమించుకోవాలని కోరారు.

బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి


మాట్లాడుతున్న ఎంపీడీఓ చంద్రశేఖర్

సత్యవేడు: మండల పరిధిలోని బడిఈడు పిల్లలందరూ బడిలోనే ఉండేలా సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం తన కార్యాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. పంచాయతీల వారీగా బడిఈడు పిల్లల వివరాలపై సమీక్షించారు. ఎంఈఓలు కె.రవి, ఉషా పాల్గొన్నారు.

జీఈఆర్ సర్వేపై సమీక్ష


మాట్లాడుతున్న డీఈఓ శేఖర్

రేణిగుంట: మండల స్థాయి జీఈఆర్(గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో)పై బుధవారం రేణిగుంట ఎమ్మార్సీలో డీఈఓ శేఖర్ సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని వలంటీర్ కన్సిస్టెంట్ రిథమ్ యాప్‌లో మిగిలిన ఏటూ బీ ఎన్‌రోల్డ్ వివరాలను సచివాలయం వారీగా పూర్తి చేయాలని సూచించారు. ఈ వివరాలను యాప్‌లో పూర్తి చేసేందుకు సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు చొరవ తీసుకోవాలన్నారు. సమావేశంలో డీఎల్‌డీఓ ఆదిశేషారెడ్డి, ఎంఈఓ ఇందిరాదేవి, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ప్రజారోగ్యానికి రక్ష



సత్యవేడు: శిబిరంలో వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది, పిచ్చాటూరు: పులికుండ్రంలో హెల్త్‌కార్డుల పంపిణీ


నాగలాపురంలో..


వరదయ్యపాళెంలో..

సత్యవేడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'జగనన్న ఆరోగ్యసురక్ష' కార్యక్రమం ప్రజారోగ్యానికి రక్షణగా నిలుస్తుందని దాసుకుప్పం పీహెచ్‌సీ వైద్యుడు గుణశేఖర్ అన్నారు. బుధవారం శిరుణంబుదూరు సచివాలయ పరిధిలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం జరిగింది. శిబిరాన్ని ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంఈఓ కె.రవి పరిశీలించారు. తిరుపతి రుయా వైద్యశాల స్పెషలిస్టు డాక్టర్లు ప్రత్యూష, కవిత, చంద్రన్ 533 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని పుత్తేరి సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పీహెచ్‌సీ వైద్యాధికారిణి మాధవి, వైద్యులు చంద్రమోహన్, రజనీకుమారి, అక్షర 461 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే బాలింతలు, గర్భిణులకు పలు సూచనలు చేశారు. కంటి వైద్యుడు కిషోర్ వైద్యపరీక్షలు చేసి ఉచితంగా అద్దాలు పంపిణీ చేశారు. ఎంపీడీఓ నరసింహారావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అరణివిద్యానాథరెడ్డి, నాయకులు జొన్నలగోపాల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

పిచ్చాటూరులో 337 మందికి వైద్య పరీక్షలు

పిచ్చాటూరు: పులికుండ్రంలో 337 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. పీహెచ్‌సీ వైద్యాధికారులు గాయత్రి, పవిత్ర, విష్ణుకళ్యాణి, జగదీష్ వైద్య పరీక్షలు నిర్వహించారు. తహసీల్దార్ మధుసూదన్, ఎంపీటీసీ సభ్యుడు రమేష్ రాజు, సర్పంచ్‌లు కిరణ్‌కుమార్, రేవతి, నాయకులు కేవీ భాస్కర్ నాయుడు, తొప్పయ్య, పాలపద్మనాభం పాల్గొన్నారు.

నాగాలాపురంలో 434 మందికి వైద్య సేవలు

నాగలాపురం: మండలంలోని బీరకుప్పం ఎంపీపీ ప్రభుత్వ పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి విజయకుమార్ ఆధ్వర్యంలో తిరుపతి రుయా వైద్య నిపుణులు, వైద్య సిబ్బంది 434 మందికి వివిధ పరీక్షలు చేశారు. ఎంపీడీఓ పీకేఎం బాబు, సర్పంచ్ హైమావతి, పార్టీ నాయకులు అపరంజిరాజు, చిన్నదొరై, మోహన్ మొదలియార్, శ్యామ్ పాల్గొన్నారు.

వరదయ్యపాళెంలో 803 మందికి..

వరదయ్యపాళెం: మండలంలోని మత్తేరిమిట్ట సచివాలయ పరిధిలోని ప్రజలకు స్థానిక ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ప్రాంగణంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యులు లావణ్య, ద్వైత, లతశ్రీ, మహాలక్ష్మి 803 మందికి వివిధ రకాల పరీక్షలు చేశారు. ఉచితంగా మందులను అందజేశారు. కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కళ్లద్దాలు అందజేశారు. సింగిల్ విండో ఛైర్మన్ హరిబాబురెడ్డి, జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ సుబ్రమణ్యం రాజు, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్‌బాబు, వైస్ ఎంపీపీ శ్యామలదేవి, నాయుడు దయాకర్ రెడ్డి, సర్పంచ్‌లు రమణయ్య, కిషోర్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి


విద్యార్థులకు భోజనం అందిస్తున్న కిషోర్‌రెడ్డి

ఏర్పేడు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యతను పాటించాలని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఏర్పేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని సూచించారు. నాడు–నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను సీఎం జగనన్న కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా తీర్చిదిద్దారని వివరించారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శివయ్య, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, నాయకులు కుప్పాల వెంకటేష్, దామోదరంరెడ్డి, హెచ్‌ఎం సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు జగనన్న సురక్ష ఓ వరం

- విద్య, వైద్యరంగాలకు సీఎం జగనన్న పెద్దపీట వేస్తున్నారు
- ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష
- బియ్యపు పవిత్రారెడ్డి


ప్రజలకు మందులు పంపిణీ చేస్తున్న పవిత్రారెడ్డి


అత్తూరులో జగనన్న సురక్ష కిట్‌ను అందిస్తున్న ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి

శ్రీకాళహస్తి: రాష్ట్రప్రభుత్వం పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. మండలంలోని కాపుగున్నేరి సచివాలయ పరిధిలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్ రెడ్డి నిరుపేదల కోసం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే సీఎం జగనన్న ఆకాంక్ష అన్నారు. ఆరోగ్యపరమైన సమస్యలు ఏవైనా ఉంటే వైద్యులు పరీక్షలు చేసి అందుకు తగిన మందులను అందజేస్తారన్నారు. శస్త్రచికిత్సలు ఏవైనా ఉంటే వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం ఉచితంగా వైద్యం చేయించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు వయ్యాల కృష్ణారెడ్డి, ఎంపీటీసీ సునీత, సర్పంచులు స్వప్న, పుష్ప, నాయకులు వెంకటేష్, మదన్‌మోహన్‌రెడ్డి, వెంకటరామయ్యయాదవ్, సుధాకర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, పసల కృష్ణయ్య, మనోహర్‌రెడ్డి, వైద్యులు పాల్గొన్నారు.

రేణిగుంటలో..

రేణిగుంట: పేదల సంపూర్ణ ఆరోగ్యానికి జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ఎంతో ఉపయుక్తమని రేణిగుంట ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని అత్తూరు సచివాలయం వద్ద బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మండల వైద్యాధికారి డాక్టర్ ఛత్రప్రకాష్‌రెడ్డి, వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.వంశీప్రియ, డాక్టర్ బి.హేమావతి, డాక్టర్ సయ్యద్ జుబేర్ తదితర సిబ్బంది సచివాలయ పరిధిలో మొత్తం 280మంది రోగులకు వివిధ విభాగాలకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు చాలా ఉపయోగంగా ఉందని, జగనన్న వైద్యం, విద్య రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చారని అన్నారు. అవసరమైన వారికి ఆపరేషన్ల నిమిత్తం సిఫార్సు చేశారు. అనంతరం రోగులకు కంటి అద్దాలు, హెల్త్‌కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రసాద్, ఇన్‌చార్జి ఎంపీడీవో వెంకటరత్నమ్మ, పంచాయతీ కార్యదర్శి వెన్నెల వైద్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

16న నైపుణ్యాభివృద్ధి శిక్షణ

సత్యవేడు: స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 16న నైపుణ్యాభివృద్ధి శిక్షణ సంస్థల ఆధునీకరణకు సంబంధించిన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ ఉషాదేవి తెలిపారు. సాంకేతిక విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఆయా పరిశ్రమల ఉత్పత్తులకు తగ్గట్టు అవసరమైన శిక్షణ ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సంకల్పించిందన్నారు. ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు వీల్స్ ఇండియా కంపెనీ యాజమాన్యంతో ఒప్పందం జరిగిందన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలో నడుస్తున్న స్కిల్‌హబ్‌ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అదే రోజున ప్రారంభిస్తారన్నారు.

జిల్లా స్థాయి వాలీబాల్ జట్టుకు ఎంపిక


మణికంఠను అభినందిస్తున్న హెచ్‌ఎం

బుచ్చినాయుడుకండ్రిగ: జిల్లా స్థాయి వాలీబాల్ జట్టుకు ఎంపికైన బుచ్చినాయుడు కండ్రిగ జెడ్పీ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి మణికంఠను మంగళవారం ప్రధానోపాధ్యాయులు రమణయ్య, పీడీలు కిషోర్‌కుమార్, మస్తాన్ అభినందించారు. ఇటీవల తిరుపతి రూరల్ మండలం దుర్గసముద్రం జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన అండర్–17 వాలీబాల్ పోటీల్లో మణికంఠ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు.

విద్యార్థినులకు యూనిఫాం పంపిణీ


యూనిఫాం పంపిణీ చేస్తున్న సునీల్‌దాసాజీ

బుచ్చినాయుడుకండ్రిగ: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలోని జూనియర్ కాలేజీలో చదువుతున్న 40 మంది విద్యార్థినులకు శ్రీఅమ్మ భగవాన్ ఏకం ఆశ్రమానికి చెందిన లోక ఫౌండేషన్ ప్రతినిధి సునీల్ దాసాజీ యూనిఫామ్ బుధవారం యూనిఫాం పంపిణీ చేశారు. ప్రపంచ బాలికల దినోత్సవం కావడంతో రూ. 80 వేల విలువైన యూనిఫాంను జత చొప్పున అందజేశామని తెలిపారు. బాలికలు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చూరుకోవాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయుడు రమణయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి పెద్దిరెడ్డి జన్మదిన వేడుకలు

రేణిగుంట: రాష్ట్ర భూగర్భ, గనుల శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం రేణిగుంటలో వైఎస్సార్ సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. రేణిగుంట పాత విమానాశ్రయ మార్గంలోని అక్షయ క్షేత్రంలో మానసిక వికలాంగుల మధ్య కేక్ కట్ చేశారు. అక్కడ ఉన్న వారికి ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో పండ్లు, రొట్టెలు, స్వీట్లు, బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంగారి రమేష్, జువ్వల దయాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, సర్పంచ్ నగేషం, వైస్ ఎంపీపీ సుజాత, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రసూల్, మండల మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్, ఇరానీ ఖాదర్, సందీప్ రెడ్డి, జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.


రేణిగుంట అక్షయ క్షేత్రంలో పండ్లు, స్వీట్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి


అన్నదానం చేస్తున్న అంజూరు తారక శ్రీనివాసులు, ఆకర్ష్‌రెడ్డి

ఆర్టీసీ బస్టాండులో అన్నదానం..

రేణిగుంట ఆర్టీసీ బస్టాండు ఆవరణలో మంత్రి పెద్దిరెడ్డి జన్మదినం సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు మన్యం శ్రీనివాసులురెడ్డి, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఆర్‌ఎం రఫీవుల్లా ఆధ్వర్యంలో 600 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంజీ రాజేష్‌రెడ్డి, మిథున్ శాలీ, షఫీవుల్లా, మురళిరాయల్, మురుగ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో..

శ్రీకాళహస్తి: పట్టణంలోని వైఎస్సార్ కూడలి వద్ద శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఎమ్మెల్యే కుమారుడు బియ్యపు ఆకర్ష్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పేదలకు అన్నదానం చేశారు. కార్యకర్తలు ముందుగా దివంగతనేత వైఎస్‌రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. 50 మంది పేద మహిళలకు చీరలు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, నాయకులు నాగార్జున రెడ్డి, పత్రా సిద్దయ్య, పవన్‌కుమార్, రామయ్య ఆచారి, చెంగల్‌రాయులు, ప్రభు, దామోదరంరెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


రేణిగుంట: కంటి వైద్యశిబిరంలో రోగుల కళ్లను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

ఉచిత కంటి వైద్య శిబిరం..

రేణిగుంట: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం రేణిగుంట పంచాయతీ కార్యాలయ ఆవరణంలో రక్షణ ట్రస్ట్ చైర్మన్ బాల ప్రత్యేక కంటి వైద్య శిబిరం నిర్వహించారు. తిరుపతి డాక్టర్ అగర్వాల్ కంటి వైద్య ఆస్పత్రికి చెందిన సిబ్బంది రోగులకు కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు గుమ్మడి బాలకృష్ణయ్య, పాలకమండలి సభ్యులు మున్నా, జయశ్యామ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మధు, గోరా, ఫాజిల్, ఫరీద్, దాము, సుబ్బారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, కరుణాకర్, లీలా, పెరుమాల్, హరిరాయల్, చల్ల జయరామయ్య, ప్రమీలమ్మ, రుషేంద్రమణి, విజయలక్ష్మి, దీపిక, షర్మిల ఠాగూర్ పాల్గొన్నారు.

ఏర్పేడులో..

ఏర్పేడు: స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద బుధవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు,

మంత్రి పెద్దిరెడ్డి జన్మదిన వేడుకలు

సత్యవేడు: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను సత్యవేడులో వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. బుధవారం స్థానిక మూడురోడ్ల కూడలిలో కేక్ కట్ చేశారు. అన్నదానం చేశారు. కార్యక్రమంలో సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సునీల్ కుమార్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నిరంజన్ రెడ్డి, నాయకులు శ్యాంప్రసాద్‌రెడ్డి, మస్తాణి పాల్గొన్నారు.

నాగలాపురం: స్థానిక పంచాయతీ ఆవరణలో కేక్ కట్ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు అపరంజి రాజు, చిన్నదొరై, ఎస్‌ఎం సురేష్, నాయకులు మహేష్ రెడ్డి, శ్యామ్, కులశేఖర్ రెడ్డి, ధనవేల్, ఆనందన్ పాల్గొన్నారు.


వరదయ్యపాళెం: మండలంలోని చెరివి రోడ్డు కూడలిలో శ్రీకాళహస్తీశ్వరాలయ పాలక మండలి సభ్యుడు పెద్దిరెడ్డి మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో పెద్దిరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేకు కోసి స్థానికులకు పంచిపెట్టారు. అనంతరం గిరిజనులకు దుప్పట్లు పంపిణీ, అన్నదానం చేశారు. పార్టీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డి, బందిల సురేష్, సర్పంచ్ శ్యామల, ఎంపీటీసీ భువనేశ్వరి, ఉపసర్పంచ్ మహేంద్ర, వినోద్ యాదవ్ పాల్గొన్నారు.

అలాగే వరదయ్యపాళెం బస్టాండ్ ఆవరణలోని వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ హరిబాబురెడ్డి, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్‌బాబు, నాయకులు దామోదర్‌రెడ్డి, చిన్నా, సిద్దిక్ పాల్గొన్నారు.

పిచ్చాటూరు: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద జరిగిన వేడుకల్లో సింగిల్ విండో చైర్మన్ కేటీ హరిశ్చంద్రా రెడ్డి, సర్పంచ్ సతీష్, పీఎంసీ చైర్మన్ యాగస్, నాయకులు మునిరాజ, గోవిందన్, పాండియన్ పాల్గొన్నారు.


సత్యవేడు: అన్నదానం చేస్తున్న పార్టీ నాయకులు


నాగలాపురంలో..


వరదయ్యపాళెంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

వృద్ధుడి ప్రాణాలు కాపాడిన గ్రీన్ అంబాసిడర్


వృద్ధుడికి మజ్జిగ తాగిస్తున్న చిన్నా

ఏర్పేడు: శ్మశానంలో పడుకుని నీరసించిన ఓ వృద్ధుడిని గుర్తించి గ్రీన్ అంబాసిడర్ చిన్నా ప్రాణాలు కాపాడిన ఘటన మండలంలోని పాపానాయుడుపేటలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం మేరకు.. మండలంలోని పాపానాయుడుపేటలో గ్రీన్ అంబాసిడర్‌గా చిన్నా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం శ్మశానానికి వెళ్లాడు. అక్కడ గుర్తు తెలియని ఓ వృద్ధుడు(80) పడుకుని నిద్రిస్తున్నాడు. వృద్ధుడిని తట్టినా పైకిలేవలేని స్థితిలో ఉన్నాడు. మజ్జిగ తెచ్చి వృద్ధుడికి తాగించాడు. కొంచెం తేరుకోవడంతో అతన్ని పాపానాయుడుపేట పీహెచ్‌సీకి తరలించి ఫ్లూయిడ్స్ ఇప్పించడంతో కొంతవరకు తేరుకున్నాడు. పుత్తూరు అని మాత్రమే చెబుతున్నాడు తప్ప వృద్ధుడు తన పేరు చెప్పలేక పోతున్నాడు. ప్రస్తుతం పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు.

డస్ట్‌బిన్స్ పంపిణీ


చెత్తడబ్బాలను అందజేస్తున్న ఎంఈఓలు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని 62 ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న 65 మంది ఆయాలకు బుధవారం స్థానిక ఎంఆర్‌సీ కార్యాలయంలో ఎంఈఓలు రవీంద్రనాథ్, మునిసుబ్రమణ్యం డస్ట్‌బిన్స్ పంపిణీ చేశారు. మొత్తం 130 డస్ట్ బిన్స్, 174 మినీ బకెట్స్, 174 ప్లాస్టిక్ బకెట్స్, మగ్గులను ప్రభుత్వం అందజేసిందన్నారు. పాఠశాలలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆయాలకు సూచించారు.

బస్సుల కండిషన్ బాధ్యత డీఎంలదే

తిరుపతి అర్బన్: తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు నడిచే ఆర్టీసీ బస్సుల కండీషన్ బాధ్యత డిపో మేనేజర్లదేనని జిల్లా ప్రజా రవాణా అధికారి చెంగల్‌రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం జిల్లాలోని 11 డిపోల మేనేజర్లతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు డిపోల వారీగా కేటాయించిన సర్వీసులను పంపాలని స్పష్టం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. సెప్టెంబర్‌లో జరిగిన సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఇబ్బంది లేకుండా బస్సులు నడిపారని అభినందించారు. అదే విధంగా 14 నుంచి 23వ తేదీ వరకు జరగనున్న నవరాత్రి బ్రహ్మోత్సవాలనూ విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో డెప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ భాస్కర్, డెప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీర్ నరసింహులు, పీవో పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.